# నాలుగవ విడత ఆర్థిక సాయంగా పేద మహిళలకు రూ.2.26 కోట్లు జమ

- కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్

కర్నూలు, సెప్టెంబరు, 16, మనం న్యూస్ : జిల్లాలో వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా వరుసగా నాలుగవ విడత ఆర్థిక సాయంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 1510 మంది పేద మహిళలకు రూ.2.26 కోట్లు వారి ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. శనివారం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కు లాలకు చెందిన అర్హులైన 3,57,844 మంది అక్క చెల్లెమ్మలకు నాలుగవ విడత ఆర్థిక సహాయంగా రూ.536.77 కోట్ల రూపాయల మొత్తాన్ని బటన్ నొక్కి ప్రత్యక్ష ప్రసారం ద్వారా సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ డా.మధుసూధన్, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, డిఆర్ఓ మధుసూధన్ రావు తదితరులు ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాపు నేస్తం ద్వారా రాష్ట్రంలో 45 సం.ల నుండి 60 ఏళ్ల లోపు వయస్సు ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన పేద మహిళలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు.. మహిళలు స్వశక్తితో ఎవరి మీద ఆధార పడకుండా సొంతంగా వ్యాపారాలు నిర్వహించుకొని స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఈ పథకం ద్వారా 2019-20 లో 1184 మందికి రూ. 1.77 కోట్లు, 2020-21 లో 1240 మందికి రూ 1.86 కోట్లు, 2021-22లో 1419 మందికి రూ.2.13 కోట్లు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. ఈ ఏడాది 1510 మంది పేద మహిళలకు రూ.2.26 కోట్లు అందించడం జరిగిందని కర్నూలు పార్లమెంటు సభ్యులు వివరించారు. ఎమ్మెల్సీ డా.మధుసూధన్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పారదర్శకంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేస్తోందన్నారు. సాంకేతిక కారణాల వల్ల లబ్ధి పొందని వారి దరఖాస్తులను పరిశీలించి ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం జరుగుతోందన్నారు.కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాలంబన, మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతోందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కాపుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతోగానో కషి చేస్తోందన్నారు.వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా వరుసగా నాలుగవ విడత ద్వారా జిల్లాలోని కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల మహిళలకు ఆర్థిక సాయంగా జమైన నగదు వివరాలు నియోజికవర్గాల వారీగాఆదోని నియోజకవర్గానికి సంబంధించి 234 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.35.10 లక్షలు జమ,ఆలూరు నియోజకవర్గానికి సంబంధించి 74 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.11.10 లక్షలు జమ,కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి 193 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.28.95 లక్షలు జమ, కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి 325 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.48.75 లక్షలు జమ,మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి 35 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.5.25 లక్షలు జమ,పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 261 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 39.15 లక్షలు జమ,పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి 321 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.48.15 లక్షలు జమ,ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి 67 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10.05 లక్షలు జమ, అనంతరం జిల్లాలో 1510 మంది లబ్ధిదారులకు కర్నూలు పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతుల మీదుగా రూ.2.26 కోట్ల మెగా చెక్కును అక్క చెల్లెమ్మలకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ సిహెచ్.శిరోమణి మద్దయ్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.నాగేశ్వర రావు, ఏపి ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జీడి.కల్పన, ఏపి జంగం కార్పొరేషన్ డైరెక్టర్ జంగం రేవతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# భూమికి రక్షణ గొడుగు ఓజోన్ పొర

- ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్లో ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్) : ఓజోన్ పొర భూమికి రక్షణ గొడుగు లాంటిదని ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో శనివారం హెచ్ఎం అధ్యక్షతన అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఓజోన్ పొర భూగోళం చుట్టూ ఆవరించి సూర్యుడి నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడకుండా అడ్డుగా ఉండి సమస్త జీవరాసులను కాపాడుతుందని తెలిపారు. చెట్లను విరివిగా పెంచి ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఓజోన్ క్షీణత వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రకతి ప్రేమికుడు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఏటా సెప్టెంబర్ 16న జరుపుకునే అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ప్రాముఖ్యత, చరిత్రను వివరించారు. ఓజోన్ పొరను రక్షించుకునేందుకు ప్లాస్టిక్, ఏసీలు, ఫ్రిడ్జ్ ల వాడకాన్ని తగ్గించాలని, కత్రిమ రసాయనాలతో తయారైన నిత్యావసర వస్తువులు కాకుండా, సహజ పదార్థాలతో తయారుచేసిన వస్తువులను ఎక్కువగా వినియోగించాలన్నారు. అలాగే సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్, కాలుష్య రహిత వాహనాలు, యంత్రాలను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, సుజాత, వనజాక్షి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బుగ్గన





కర్నూలు, సెప్టెంబర్ 16,మనం న్యూస్ : కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించేందుకు పర్యటిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,జిల్లా ఎస్పీ కష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ముందుగా హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తూ హెలిప్యాడ్ వద్ద లెవెలింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అదే విధంగా హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరకు రెండు ప్రక్కల బ్యారికేడింగ్ చేయించాలని ఆర్ అండ్ బిఎస్ఈని ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తుకి చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. హెలిప్యాడ్, వేదిక స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన టెంట్స్, మొబైల్ టాయ్లెట్స్, అదే విధంగా త్రాగునీటి సరఫరాకి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి వేదిక ప్రాంతానికి వచ్చే మార్గంలో రోడ్ లెవెలింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఎస్ఈ ని అదేశించారు. అదే విధంగా రోడ్డు మార్గంలో ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని, రోడ్డు వెడల్పు కూడా పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైలాన్ ప్రారంభించే ప్రదేశములో రోడ్డు మార్గం లెవెలింగ్ చేయించాలని, చుట్టూ డబుల్ బ్యారికేడింగ్ వేయించాలని, ప్రజలకు ఎండ తగలకుండా షామియానా వేయించాలన్నారు. పంప్ హౌజ్ భవనాన్ని పరిశీలిస్తూ పవర్ సప్లైస్, మోటర్ కెపాసిటీ, డిస్చార్జ్ కెపాసిటీ యొక్క వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి గెలుపునకు కృషి చేస్తా

- వరుసగా నాలుగోసారి కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు



హొళగుంద, సెప్టెంబర్ 16, మనం న్యూస్: పార్టీ అధిష్టానం పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి వరుసగా నాలుగోసారి వైసీపీ మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి గుమ్మనూరు జయరాంకి ధన్యవాదాలు తెలుపుతూ. పార్టీ కోసం, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కషి చేస్తానని హొళగుంద మండల వైసీపీ కన్వీనర్ ఎం. షఫీఉల్ల అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు మండల వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ నుండి ర్యాలీ నిర్వహించి, వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కన్వీనర్ షఫీఉల్ల స్వగహానికి చేరుకొని బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కన్వీనర్ పదవి బాధ్యతలు నిర్వర్తించడం కత్తిమీద సాము లాంటిది అని, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు షఫీఉల్ల నాయకులు మరియు కార్యకర్తలందరిని కలుపుకుంటూ తన కర్తవ్యం నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు ఈసా, ఎంపీటీసీలు మల్లికార్జున, శేక్షవలి, నాయకులు గిరి, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జాకీర్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన టెంకాయల వేలంపాట



గోనెగండ్ల, సెప్టెంబర్ 16, (మనంన్యూస్) : గోనెగండ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ చింతల ముని నల్లారెడ్డి స్వాముల వారి ఆలయం నందు దశమి ఉత్సవం సందర్భంగా ఆలయ అభివద్ధికి గాను టెంకాయల వేలంపాట వెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు. గోనెగండ్ల ఎమ్మిగనూరు ఆదోని బళ్ళారి నుండి టెంకాయల వ్యాపారస్తులు వేలంపాటలో పాల్గొన్నారు.కమిటీ నిర్వహించిన వేలం పాటలో బళ్లారి పట్టణానికి చెందిన లక్ష్మి ఆరు రోజులకు.1,60,000 రూపాయలకు వేలం పాటను దక్కించుకుంది. టెంకాయలు జత 60 రూపాయలుగా కమిటీ వారు నిర్ణయించారు.రేపు నెల 3వ తారీకు నుండి 8 వ తారీకు వరకు అమ్ముకోవాల్సిందిగా అనుమతి ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దీనికి విరుద్ధంగా గోనెగండ్ల గ్రామ దుకాణదారులు మూడు నుండి ఎనిమిదో తేదీ వరకు ఎవరైనా టెంకాయలు అమ్మినట్లు తెలిసిన ఆలయ కమిటీ వారు తెలియజేసిన ప్రకారంగా పోలీసు వారి సమక్షంలో జరిమానా విధించి దుకాణాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఇది గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రంగముని, భాస్కర్ రెడ్డి, దొరబాబు నాయుడు,పూజారి చంద్రశేఖర్, కౌలుట్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు పూజారి ఓబులయ్య, కౌలుట్లయ్య, లక్ష్మయ్య, మల్దకల్, గుడి పూజారులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పకడ్బందీగా నిర్వహించండి

జూపాడు బంగ్లా సెప్టెంబర్ 16, (మనం న్యూస్) : రీ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ బి పుల్లయ్య యాదవ్ అధికారులకు సూచించారు. ఆయన శనివారం మండలంలోని తంగడంచ గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు. పగడ్బందీగా సర్వే నిర్వహించి రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలకష్ణ వీఆర్ఏ ఆంజనేయులు సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయండి

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



క్రిష్ణగిరి, సెప్టెంబర్, 16, మనం న్యూస్ : ఈనెల 19వ తారీకుక్రిష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామం నందు పంప్ హౌస్ నుండి 68 చెరువులకు నీరుమళ్లించే ఎత్తిపోతల పథకంప్రారంభోత్సవానికి వస్తున్నముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరి పట్టణంలోని సహకార సొసైటీ కార్యాలయం నందు ఎంపీపీ కంగాటి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ క్రిష్ణగిరి, వెల్దుర్తి,తుగ్గిల, పత్తికొండ, మండలాల్లో ఉన్న చెరువులన్నింటికీ జలకల రాబోతుందని, పశ్చిమ ప్రాంత రైతుల కల నెరవేరబోతుందని హర్షం వ్యక్తం చేశారు.లక్షల ఎకరాలకు సాగునీరు,తాగునీరు వసతి అందుతుందని పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడనికొనియాడారు. ఈ బహుత్తరమైన కార్యక్రమాన్ని ఘనంగా క్రిష్ణగిరి మండల నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో క్.ఆర్.బి. వెంకట రాముడు, సహకార సొసైటీ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి, కటారి కొండ మాధవరావు, మండల కన్వీనర్ ఆర్.లక్ష్మి కాంత్ రెడ్డి, గుడంపాడు శ్రీనాథ్ రెడ్డి, సి హెచ్ ఎర్రగుడి భీమ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కటారి కొండ సురేష్, సుదర్శనం, ఆచారి తిమ్మరాజు, సుభాష్, చిన్నయ్య, అమకతాడు బాలు, శేఖర్, శేఖర్ రెడ్డి,మధుసూదన్ నాయుడు, రామానాయుడు, పుట్లూరు కాంత్ రెడ్డి, శేషురెడ్డి, ఎరుకల చెరువు ప్రహ్లాద్, మధు ఆగవేలి తెలుగు వెంకటేష్, కోయిలకొండ శంకరయ్య, గోవిందరాజులు, బాలు, చిట్యాల బాల, ఈశ్వరయ్య, తొర్పోడు దస్తగిరి, రామచంద్రుడు, క్రిష్ణగిరి జైరామ్ రెడ్డి, డీలర్ నారాయణ, జింకల చిన్నన్న,హుస్సేన్ సాహెబ్, కరకుంట నాగేశ్వర్ రెడ్డి, కార్యకర్తలుపాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

- హుసేనాపురం గడప గడపలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివద్ధి వైసిపి ప్రభుత్వ పాలనతోనే సాధ్యపడుతుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో సర్పంచు చంద్ర గోవర్ధనమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గడిచిన నాలుగేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలు, చేకూరిన లబ్ధి గురించి వివరించి నవరత్న పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో పొందుపరిచిన సంక్షేమ పథకాలన్నింటిని తూచా తప్పకుండా నెరవేర్చారన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఇంతలా పరితపిస్తున్న ముఖ్యమంత్రిపైప్రతిపక్షాలు, పచ్చ మీడియా బురదజల్లుతున్నాయన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, పేద ప్రజల జీవితాలు బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో సీఎంగా మళ్లీ జగనన్నను చేసుకోవాలన్నారు. హొకార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జడ్పిటిసి సభ్యులు రంగనాథ్ గౌడ్, తహసిల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ లోటర్ భాష, సింగిల్ విండో ప్రెసిడెంట్ నాగ తిరుపాలు, గ్రామ మాజీ సర్పంచ్ చిన్న అయ్యన్న, నాయకులు పాలకులను వేణుగోపాల్ రెడ్డి, చంద్ర పెద్ద స్వామి, వెంగన్న, గోపా రమణారెడ్డి, గోపా సుబ్బారెడ్డి, కాల్వ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సుధీర్, కొమ్ము లక్ష్మన్న, న్యామతుల్లా, యువరాజు, జాకీర్ హుస్సేన్, వివిధ గ్రామాల వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలి



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): మండల వ్యాప్తంగా వర్షాలు కురవక సాగు చేసిన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని ఓర్వకల్లును వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నన్నూరు, ఓర్వకల్లు రైతు భరోసా కేంద్రాల్లో అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ పంటల సాగుకు గతేడాది చేసిన అప్పులు ఈ ఏడాదైనా తీరుతాయని ఆశించి రైతులు పంటలు వేస్తే వరుణుడు ముఖం చాటేయడంతో పంటలు దెబ్బతిని రైతుల ఆశలు అడియాసలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై నెలలో చెదురు ముదురు వర్షాలు పడడంతో రైతులు కంది, మొక్కజొన్న, ఆముదం, ఉల్లి తదితర పంటలు సాగు చేశారని అయితే సెప్టెంబర్ నెల పూర్తికావస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ ఎండు దశకు చేరుకున్నాయన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఎకరాకు రూ.40 నుంచి రూ.50 వేల దాకా పెట్టుబడులు పెట్టి రైతులు అప్పుల పాలయ్యారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం అందించి, కౌలు రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరారు. అలాగే రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కాటికాపర్ల సంఘం నాయకులు కష్ణుడు, రోషన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయచవితి పండుగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకుందాం

- డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు



హొళగుంద, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : వినాయచవితి పండుగను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకుందామని డిఎస్పీ శ్రీని వాస్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామ పెద్దలతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య సోదర భావం పెంపొందిస్తాయని, ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవడంలోనే అసలైన సంతోషం ఉంటుందని అన్నారు. వినాయకుని నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా అన్నదమ్ముల్లా కలిసి పండుగను జరుపుకోవాలని అన్నారు. పుకార్లను నమ్మవద్దని, అందరూ కలిసికట్టుగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

